# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ఆర్థిక నేరాల పై సిఐడి అధికారులకు సిబ్బందికి చట్టాలపై అవగాహన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వైట్ కాలర్ నేరాలు, ఆర్థిక నేరాలు గురించి సిఐడి రీజినల్ ఆఫీస్ స్థానిక సిఐడి డీజీపీ డాక్టర్ ఎ రవిశంకర్ ఆదేశాల మేరకు రాజమండ్రి సి ఇప్రాంతీయ అధికారి అస్మా ఫర్వీన్ పర్యవేక్షణలో సిఐడి అధికారులకు సిబ్బందికి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ వి గోపాలకృష్ణ మాట్లాడుతూ చిట్ ఫండ్స్, ఎం ఏ ఎం కోపరేటివ్ సొసైటీ సంస్థలలో ఆర్థిక నేరాలలో పాల్పడే కంపెనీలపై బాధితులకు న్యాయం జరగడానికి దర్యాప్తులో ఎలాంటి మెలికలు పాటించాలి నేరస్తుల ఆస్తులు ఎలా అటాచ్ చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ పి పి కె రాధాకృష్ణ రాజు మాట్లాడుతూ, ఆస్తుల వేలంపై దర్యాప్తు అధికారి బాధితులకు సత్వర నాయం కోసం కోర్టులో పాటించవలసిన మెలకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నామ సూర్యనారాయణ అడిషనల్ పి పి అయిదవ కోర్టు, రాజమండ్రి, శ్రీ కనక లింగేశ్వరరావు అడిషనల్, ఫ్యామిలీ కోర్టు రాచపల్లి ప్రసాద్, పి పి పి డి జె కోర్టు, రాజమండ్రి, సిఐడి ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు...

## పరిశ్రమల అనుమతులు పారదర్శకంగా, వేగంగా మంజూరు చేయాలి




**జిల్లాలో 2,104 పరిశ్రమలకు సింగిల్ డెస్క్ అనుమతులు : జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 30 :** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులను పారదర్శకంగా, త్వరితగతిన పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏక గవక్ష (సింగిల్ డెస్క్) విధానం కింద గడచిన త్రైమాస కాలంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి అందిస్తున్న వివిధ రాయితీలు, 30వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ - 2025లో కాకినాడ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జరిగిన ఒప్పందాల అమలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత త్రైమాస కాలంలో జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 2,513 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 2,104 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన 409 దరఖాస్తులు ప్రస్తుతం వివిధ శాఖల వద్ద పరిశీలనలో ఉన్నాయని, అవన్నీ నిర్దిష్ట గడువులోపు పరిష్కరించా లని అధికారులకు స్పష్టం చేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ తదితర రాయితీల కింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాలకు చెందిన 8 యూనిట్లకు సుమారు రూ. 23 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీ.హెచ్. గణపతి, ఏడీ ఎస్. విజయ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ. రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణమూర్తి, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది మరియు వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ




- పీజీఆర్ఎస్, రెవెన్యూ, స్వామిత్వ సర్వే, యూరియా లపై జిల్లా స్థాయి సమీక్ష
- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30**

బొమ్మూరు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో పీజీఆర్ఎస్, రెవెన్యూ సమస్యలు, స్వామిత్వ సర్వే, యూరియా లభ్యత, ఈపీటీఎస్ లీగల్ కేసులు, గృహ నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్షించారు. జనవరి నెల పింఛన్లను డిసెంబర్ 31వ తేదీననే లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 30వ తేదీన పింఛన్ డిస్బర్సింగ్ అధికారులకు నగదును ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గ్రీవెన్స్ పరిష్కారం, భూ సమస్యలు, యూరియా సరఫరాపై గ్రీవెన్స్ అర్జీలను 24 గంటలలోపు పరిశీలించాలని, గడువు లోపే నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

భూ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, సీసీఎల్ఏ మార్గదర్శకాల ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించే చర్యలు చేపట్టాలని తహసీల్దార్లకు సూచించారు. జిల్లాలో ఫేజ్%-%2 కింద 102 గ్రామాల్లో స్వామిత్వ సర్వే జరుగుతోందని, గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తైందని, 95 గ్రామాల్లో వెక్టరైజేషన్ పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. సర్వే, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి స్వామిత్వ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

జిల్లాలో యూరియా నిల్వలు ఉన్నాయని, మండలాల్లో కొరత ఏర్పడితే అధిక నిల్వలు ఉన్న మండలాల నుంచి తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కాంటెంప్ట్ కేసులపై ఆలస్యం లేకుండా కౌంటర్లు దాఖలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిక పథకాల కింద విడుదలయ్యే నిధులను వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. పుష్కరాలకు సంబంధించి శాఖలు చేపట్టనున్న పనుల అంచనా వ్యయ వివరాలను త్వరితగతిన సమర్పించాలని సూచించారు. జిల్లాలో వివిధ వర్గాలకు 2,34,076 మంది లబ్ధిదారులకు పెన్షన్లు విడుదల చేయనున్నారు. రూ. 102.82 కోట్ల నగదును వినియోగించనున్నట్లు ఆమె వివరించారు. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దనే పెన్షన్ అందేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, కేఆర్ఆర్సీ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓలు రాణి సుస్మిత, నాయక్, డీఆర్డీఏ పీడీ మూర్తి, జిల్లా అధికారులు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య సతీష్ రెడ్డి కి ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 30:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: భారత ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి. అకాడమీ సంస్థ మంగళవారం విజయవాడలో నిర్వహించిన 71వ ఐ.సి.టి. అకాడమీ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్‌లో ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డును ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎన్.సతీష్ రెడ్డి కి ప్రధానం చేసినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ మరియు ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు ను పొందిన డాక్టర్. సతీష్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. సతీష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్య లో అసాధారణ నాయకత్వాన్ని మరియు విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య అనుసరిస్తున్న ప్రభావవంతమైన ప్రయత్నాలను అభినందిస్తూ, ఐ.సి.టి అకాడమీ బోర్డు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ప్రధానం చేసింది అన్నారు. ఈ అవార్డు తో మరింత సంస్కరణలతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మరింత ఉత్సాహంగా ముందుకు వెళతామని అన్నారు. ఐసిటి అకాడమీ భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు పరిశ్రమల సహకారంతో చేపట్టిన ఒక కార్యక్రమం. ఐసిటి అకాడమీ ఒక లాభాపేక్ష లేని సంస్థ. ఈ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు గ్రహీత డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి కి డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి. శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్లు డా. ఎస్. రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, వివిధ విభాగాల డీన్ లు విభాగాధిపతులు అభినందనలు తెలియజేశారు.



## నూతన సాంప్రదాయానికి నాంది కావాలని నూతన సంవత్సర వేడుకలు



**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** నూతన సంవత్సర వేడుకలను , సామాజిక బాధ్యతతో కూడిన నూతన సాంప్రదాయానికి నాందిగా జరుపుకోవాలని మంగళవారం జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. కుటుంబ సభ్యులతో ఇంటి వద్దనే నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ, విలువలు ప్రతిబింబించే విధంగా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కలెక్టర్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ జేశారు. రానున్న సంవత్సరం జిల్లాలో శాంతి, అభివృద్ధి, ప్రజల సంక్షేమం బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజ పురోగతికి తోడ్పడాలని తెలిపారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే వారు పుష్పగుచ్ఛాలు, పూలదండలు, శాలువాలు వంటివి తీసుకురావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వాటికి బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పెన్నులు, విజ్ఞానాన్ని పెంపొందించే టెక్స్ట్ బుక్స్ తీసుకుని రావాలని కోరారు. విద్యను ప్రోత్సహించే ఆలోచనతో నూతన సంవత్సరాన్ని ప్రారంభించడం మంచి సంప్రదాయంగా నిలుస్తుందని పేర్కొంటూ, జిల్లా ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.

## డిసెంబర్ 31న ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్

- జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 30:** డిసెంబర్ 31 బుధవారం రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని ఎవరైనా తాగి బండి నడిపితే కేసులు నమోదు చేస్తామని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ 2026 నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరాదన్నారు. బైకులపై సైలెన్సర్ తొలగించి తిరిగినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా, అల్లరి చేస్తూ రోడ్ల మీద తిరిగినా చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో ప్రత్యేకంగా స్పెషల్ టీములు ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు మధ్యలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం నిషేధమన్నారు. నూతన సంవత్సర వేడుకల్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై రఘునాథరావు కోరారు.






# ఎరువుల యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలి.



మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 30:** ఎరువుల యాజమాన్యం పై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగం సుధామోదిరి పిలుపునిచ్చారు.మంగళవారం కిర్లంపూడి మండలం సోమరాయుని పేట గ్రామంలో దాల్వా సాగు సమాయత్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం దాల్వా సీజన్ ప్రారంభం కానున్నందున దమ్ములో వేయవలసిన ఎరువులు గురించి,రైతులు వేయవలసిన పంట రకముల గురించి వివరించారు.ఈ సందర్భంగా వ్యవసాయశాఖ రాయితీపై అందిస్తున్న జీవరసాయన ఎరువులు గురించి కూడా రైతులకు విపులంగా వివరించారు. ప్రస్తుతం దాల్వా సీజన్ కు యూరియా రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని,అర్హులైన ప్రతి రైతుకు కూడా యూరియా కార్డుల ద్వారా యూరియా అందించడం జరుగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.ప్రతి రైతు పంట నమోదు విధిగా చేయించుకోవాలని సూచించారు. కోతల అనంతరం వ్యర్థ పదార్థాలను ఎవరు కాల్చరాదని కాల్చడం వల్ల కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,వీఐ విజయరాణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలి.

- ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 30:** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సతీమణి పద్మావతి,ముద్రగడ గిరిబాబులకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడం స్వామివారిని దర్శించుకోవడం చూస్తుంటే రోజురోజుకు ప్రజల్లో భక్తి భావం పెరగడం శుభపరిణామన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పైనా ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్న కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.ఆయన వెంట జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్.సి, ఎస్.టి, బిసి సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి విరాళాలు అందించాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విజ్ఞప్తి

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 30:**

కాకినాడ జిల్లాలోని ఎస్.సి, ఎస్.టి, బిసి సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమానికి దాతలు, వితరణశీలురు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు, అధికారులు, ప్రజలు ఉదారంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో నిర్వహిస్తున్న సుమారు 100 సంక్షేమ హాస్టళ్లలో దాదాపు 15 వేల మంది పేద వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో హాస్టళ్లలో కనీస వసతుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదాశయ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా భూరి విరాళాలు అందించి ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలియజేసే వారు విరాళాలను ధన రూపంలో గానీ, దోమ తెరలు, ఆర్ఓ ప్లాంటులు, లైట్లు, ఫాన్లు, మోడ్రన్ లైబ్రరీ వంటి వస్తు రూపంలో గానీ అందజేయవచ్చని తెలిపారు.విరాళాలను జిల్లా కలెక్టర్, కాకినాడ వారి యుపిఐ ఐడి: 79296001ఏ%బఎఅ% కు %ఖా× ×ణ/ు= జశీసవ% ద్వారా గానీ, లేదా %ణఆరతీఅష్ జశీశ్రీశ్రీవశ్రీశీతీ ఖఖణ (ూఎఔశీబత్ చీఖవవ), 1440120110000923 (ూఎఔశీబత్ చీబఎవతీ), ఖదీ×చీ0814407 (×ఖీూజ జశీసవ), ఖఅఆశీఅ దీఖఅని శీట ×అంఖు, జశీశ్రీశ్రీవఔశీతీఖవ దీతీఖఅష్ట్ర% అకౌంటుకు నగదు బదిలీ, చెక్కు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలని కోరారు.

పేద విద్యార్థుల జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దే ఈ ఉదాత్త కార్యక్రమంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా మైక్రోఫెస్ట్

- సూక్ష్మజీవ శాస్త్రంలో మరిన్ని పరిశోధనలు జరగాలి : అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 30 :**ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మైక్రోఫెస్ట్ – 2025 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు.

లూయి పాశ్చర్ జయంతిని పురస్కరించుకుని నాలుగు రోజుల పాటు సూక్ష్మజీవ పరిశోధన అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ వంటి వివిధ పోటీలను నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందించిన అనంతరం డాక్టర్ నాయుడు మాట్లాడుతూ నేటి వైద్య రంగంలో సూక్ష్మజీవ శాస్త్రం ప్రాధాన్యత ఎంతో కీలకమని, విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో విద్యను అభ్యసించాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే వ్యాక్సినేషన్ ద్వారా వ్యాధులను నివారించడమే ఉత్తమ మార్గమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సూక్ష్మజీవ శాస్త్ర విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు వి. అనిల్, డి. మాధవి రత్నప్రియ, సుభాషిణి తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభువైన ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలి



గ్రేస్ గాస్పల్ మినిస్ట్రీస్ వెల్ఫేర్ సొసైటీ అధినేత, పాస్టర్ ,రెవరెండ్ టాటా విక్టర్ పెనుమాక

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:**ప్రభువైన ఏసుక్రీస్తు దీవెనలు, శాంతి, సమాధానాలు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని గ్రేస్ గాస్పల్ మినిస్ట్రీస్ వెల్ఫేర్ సొసైటీ అధినేత, పాస్టర్ ,రెవరెండ్ టాటా విక్టర్ పెనుమాక దీవించారు. క్రిస్మస్ మాసోత్సవం సందర్భంగా రూరల్ మండలం రాజవోలు గ్రామంలో క్రీస్తు కృప సంఘం ఆవరణలో సంఘ పెద్దలు, క్రైస్తవ జనుల మధ్య ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తాపేశ్వరం కు చెందిన బిషప్ డాక్టర్ జే.డేనియల్ పాల్ క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. స్తుతి ఆరాధన, క్యాండిల్ లైట్ ఆరాధన లతో పాటు, క్రీస్తు జన్మదిన విశేషాలతో స్కిట్ ప్రదర్శన, నృత్యాలు ప్రదర్శించిన బాల బాలికలకు ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో కృపా,వంశీ క్రిస్మస్ బ్యాండ్ ఆహుతులను అలరించింది. అనంతరం మినిస్ట్రీస్ అధినేత టాటా పెనుమాక మాట్లాడుతూ, 2003 నుండి చర్చ్ నిర్మాణం చేసి క్రీస్తు పరిచర్య చేస్తున్నానని, సంఘ పెద్దలు, సంఘ సభ్యుల సహకారాలతో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి సంవత్సరం పేదలకు వస్త్ర , అన్నదానాలు చేస్తామని, పేద పాస్టర్ల ను సత్కరిస్తామని, ఆర్థిక సహాయం చేస్తున్నామని టాటా విక్టర్ తెలిపారు. క్రీస్తు పరిచర్యలో తన కుటుంబ సభ్యులతో కలిసి చేస్తున్నామని అన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభువు పరిచర్యను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఉద్దేశంతో గత 29 సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు, పేదలకు చీరలు ,దుప్పట్లు నూతన వస్త్రాలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యఅతిథి డానియల్ పాల్ క్రిస్మస్ సందేశనిస్తూ పాపులైన మానవాళి కోసం మనుష్య రూపంలో దిగివచ్చిన దేవుని కుమారుడు ఏసుక్రీస్తు శిలువపై మరణించి మానవాళిని రక్షించారన్నారు. క్రీస్తు జన్మదినాన్నీ యుగాంతం వరకు జరుపుకుంటామని క్రీస్తు మరణం జయించిన సజీవుడన్నారు.

## చిల్లంగి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు.

-స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ పారిశ్రామికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 30:**కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాది మందులు భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని కోరారు. ఆలయానికి వచ్చిన సంపర సుధాకర శ్రీ వినాయక వర్మకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయంలో సుమారు 40 లక్షల రూపాయలతో అన్నదాన సత్రం నిర్మిస్తున్న సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో వేధపండితులు సుప్రభాత సేవతో ప్రారంభించి విశేష పూజలు నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీగా భక్తులు తరలి రావడంతో భక్తులతో ఆలయం కిటకిలాడింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## ర్యాలిలో ముక్కోటి ఏకాదశి వైభవం.. వైకుంఠ ద్వార దర్శనంతో భక్తుల వెల్లువ



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 30:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ జగన్మోహిని కేశవ %ఞ% గోపాల స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శనాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

తెల్లవారుఝూమున ఉదయం 3 గంటల నుంచే స్వామివారికి ప్రాతఃకాలర్చన, అభిషేకములు, పంచహారతులు, ధూపసేవలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వార దర్శనాలను ప్రారంభించారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా టి.వి. ఫణికుమార్ శర్మ అవధాని వారి చేత వేదపారాయణం జరిగింది. సమయమంతుల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మహిళా గీతా సమాజం భజనలు నిర్వహించగా, ర్యాలి గ్రామానికి చెందిన కళాకారులు కోలాటం ప్రదర్శించారు. అలాగే శ్రీమతి పసుపులేటి నాగమణి గారి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు లలితా మణిద్వీప పారాయణం భక్తులను ఆకట్టుకుంది.మధ్యాహ్నం అమలాపురం నుండి వచ్చిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కోలాటం భజన మండలి కోలాటం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెల్లవారుఝూమున నుంచే భక్తులు విశేషంగా విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాలన్నీ ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించబడ్డాయి.

## రంగు పడిందో..దొరికేసినట్టే

- రాయితీ బియ్యం అక్రమాలకు చెక్



**ఏలూరు డిసెంబర్ 30 పెన్‌పవర్** :పేద ప్రజలకు రాయితీపై ఇస్తున్న బియ్యాన్ని అక్రమార్కులు దారి మళ్లిస్తున్నారు .ఎక్కడైనా పట్టుబడ్డా అది రేషన్ బియ్యమా..లేదా మిల్లు చెందిదా?అన్నది స్టాకు రిజిష్టర్ బట్టి తేల్చి చెప్పేవారు.

ఒక్కోసారి అలా గుర్తించడం కూడా కష్టమవుతోంది.ఇకపై అలాంటి ఇబ్బంది లేకుండా బియ్యం గుట్టు పట్టేయొచ్చు.

ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఎఫ్ఆర్‌కె ఐరన్ స్పాట్ కిట్లను పంపించింది.వీటితో పరీక్షిస్తే..రేషన్ బియ్యమా?కాదా ?అన్నది ఇట్టే పసిగట్టేయ్యవచ్చు.ఎఫ్ఆర్‌కె అంటే ఫోర్టిఫైడ్ రైస్‌లో ఇనుము ఉందోలేదో త్వరగా తెలుసుకోవడానికి ఉపయోగించే పరికరం.ఈ కిట్‌లోని రసాయనాలు బియ్యంపై వేసినప్పుడు అవి ఊరన్ ఆయాన్లతో చర్య జరిపి రంగు మారుస్తాయి.ఐరన్ ఉంటే ఆ బియ్యం గిజలు ఎరుపు రంగులోకి మారతాయి.ఇలా గుర్తిస్తారు..పట్టుబడిన బియ్యం నమూనా తీసుకుంటారు.తొలుత హెచ్‌సిఎల్ (హైడ్రో క్లోరిక్ యాసిడ్) ద్రావణాన్ని పూర్తిగా తడిచే వరకు పోస్తారు.వెంటనే కేఎన్‌పిఎస్ (పోటాషియంథియో సైనేట్) ద్రావణాన్ని కలుపుతారు.ఐరన్ ఉన్న గింజలు వేంటనే ఎరుపు రంగులోకి మారతాయి.

తద్వారా అవి రేషన్ బియ్యంగా గుర్తిస్తారు.

సంభందిత వ్యక్తులపై 6ఏ కేసు నమోదు చేస్తారు

## అగ్ని బాధితులకు పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అప్పనహస్తం



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 30:**కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని ఇటీవలే మొండి పోరా గ్రామంలో విద్యుత్ సర్క్యూట్ వల్ల తాటాకిల్లు దగ్ధమైన బాధితులకు పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సుమారు 12,000 రూపాయల నిత్యవసర వస్తువులు,వంటసామాగ్రి దుప్పట్లు,దోమతెరలు,కిరాణా సరుకులు,కూరగాయలు సర్పంచ్ గంటి వెంకట సుధాకర్,పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వెంకటేష్, శ్రీనివాస్, శ్రీనివాస్,రాంజీ కాట్రేనికోన ఉప సర్పంచ్ కముజు మల్లికార్జునరావు,నందిక శ్రీనివాస్,రేవు వెర్రియ,వస్కా గోవింద్,గుత్తుల అబ్బు,మట్టపర్తి ఆనంద్,రేవు రాజు, రేవు అరుణ్,నెలపాటి రాంజీ,నేలపాటి రాంబాబు, బీర వరద రాజు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కరాటం పుట్టినరోజు వేడుకల్లో జగదీశ్వరి విజయ్ దంపతులు.



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 20.**డిసిసిబి మాజీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, ఏజెన్సీ టైగర్ గా పిలవబడే కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జంగారెడ్డిగూడెం గ్రామ శివారులో ఉన్న కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ లు హాజరయ్యారు. రాంబాబుతో కొద్దిసేపు ముచ్చటించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కరాటం,శాప్ డైరెక్టర్ జగదీశ్వరినీ ఘనంగా సన్మానించారు. సమాజ సేవలో భాగస్వాములు కావాలని, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆ దంపతులను రాంబాబు ఆశీర్వదించారు.

## చిన్న వెంకన్న సేవలో వైసీపీ నాయకులు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.**వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ద్వారకా తిరుమలలో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి ఆలయంలో ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో నాయకులకు స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత, తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లు బోయిన వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.**
నియోజకవర్గంలోని ప్రజానీకం సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు కోరారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వేళ్ళ చింతల గూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దిపాటి, మధు రంగ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘంటా మధు కృష్ణ తదితరులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వీరు పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం దినదిన అభివృద్ధి చెందాలని ప్రజలు సుఖంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన సంవత్సరం వేడుకలను సురక్షితంగా జరుపుకోవాలి

- ఎస్సై మోహన్ కుమార్



**కాజులూరు, పెన్ పవర్ డిసెంబర్ 30:**కాజులూరు మండల ప్రజలందరికీ గొల్లపాలెం పోలీస్ నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు. రానున్న నూతన సంవత్సరాన్ని ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతూ, శాంతిభద్రతలు మరియు ప్రజల భద్రత దృష్ట్యా గొల్ల పాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్ పలు సూచనలు జారీ చేశారు.పోలీస్ అధికారులు మాట్లాడుతూ రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, అతివేగంగా వాహనాలు నడపడం, బైక్ రేసింగ్‌లకు పాల్పడటం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలునడపకూడదని, డిసెంబర్ 31 రాత్రి మండలం అంతటా విస్తృత తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల జప్తు సహా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అదేవిధంగా 31వ తేదీ రాత్రి అనవసరంగా రోడ్లపై తిరగకుండా, వీలైనంత వరకు వేడుకలను ఇళ్లలోనే జరుపు కోవాలని సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈవెంట్లు లేదా పార్టీలను నిర్వహించాలను కునే వారు పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరిగా పేర్కొన్నారు. అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో లేదా కాలనీల్లో డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని, ధ్వని కాలుష్య నియమాలను ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్స్‌ను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగం, సరఫరా చేస్తే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.మీ సంతోషం మీకే కాకుండా మీ కుటుంబానికి, ఇతరులకు కూడా భద్రతగా ఉండేలా బాధ్యతాయుతమైన పౌరులుగా పోలీసులకు సహకరించాలని గొల్లపాలెం ఎస్సై కోరారు.

# వైసిపి సంస్కృతి రప్పా రప్పా ను ఉక్కుపాదంతో అణిచివేస్తాం



- నాయకుల పిల్లలతో కూడా కత్తులు పట్టిస్తారా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:**
ఇటీవల జగన్ పుట్టినరోజు వేడుకల్లో రాజకీయాలంటే తెలియని చిన్న పిల్లల చేత కత్తులు పట్టించి, నడిరోడ్డుపై మేకపోతులను బలిస్తూ, రక్తం చల్లుతూ 'రప్పా రప్పా' అంటూ తిరగడం పైశాచికత్వం చూసి షాక్ అయ్యానని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇటువంటి అరాచకాలు చూడలేదని వైసిపి వచ్చిన తర్వాతే హింస రాజకీయాలు ప్రారంభమయని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకుల పిల్లల చేత కూడా ఇలాగే కత్తులు పట్టిస్తారా పోలీస్ కేసులు పెట్టించుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. కార్యకర్తల పిల్లలకి కత్తులు, కేసులు వైసిపి నాయకుల ద్వంద నీతికి నిదర్శనమన్నారు. స్థానిక ఆర్యాపురం టింబర్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో ఎమ్మెల్యే వాసు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ తన పిల్లలను లండన్, విదేశాల్లో చదివిస్తున్నారని, వారి పిల్లలు విద్యా, ఉద్యోగాలు బాగుండాలి, కార్యకర్తల పిల్లలు కేసుల్లో ఇరుక్కుని జైళ్ల చుట్టూ తిరగాలనే రీతిలో జగన్ తీరు ఉందని మండిపడ్డారు. నగరంలో రౌడీయిజం, గుండాయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని, అవసరమైతే పిడి యాక్టలు, నగర బహిష్కరణల వరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైసీపీ వారి అసాంఘిక శక్తులను ఉక్కు పాదంతో అణిచి వేస్తామని హెచ్చరించారు. గత వైసిపి హయాంలో ప్రజల సమస్యలను , అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి రూ.3.28 కోట్ల సాయం అందించామని, నగర చరిత్రలోనే ఒక రికార్డున్నారు. మరో 49 చెక్కులు, 5 ఎల్ ఓ సి ల ద్వారా రూ. 34.70 లక్షల సాయాన్ని అందించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా 74 దరఖాస్తులకు రూ. 3.12 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.7కోట్ల 39 లక్షల సిస్సార్ నిధులతో నగరంలో అభివృద్ధి పనులు చేసామన్నారు. గత ఐదేళ్లలో పేపర్ మిల్, ఓ ఎన్ జి సి, గెయిల్ వంటి సంస్థల సిఎస్సార్ నిధులు దారిమళ్లించారా అనే అనుమానాలు కలుగుతున్నాయని, వైసిపి నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘాటుగా అందిస్తూ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. అనంతరం అర్హులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ మీడియా సమావేశంలో కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు, నక్కా చిట్టిబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, , కొయ్యల రమణ, జవ్వాది మురళి, మొకమాటి సత్యనారాయణ, , , చాపల చిన్న రాజు, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండిప్రియ, కప్పల , రుంకాని విజయ్, సలాది ఆనంద్, ప్రభుదాస్, కానేటి కృపామణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహినికేశవ స్వామి అన్నదాన ట్రస్ట్ కు భక్తులు విరాళం




జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన జిల్లా దేవాలయ శాఖ అధికారి

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 30:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి యున్న ప్రఖ్యాత జగన్మోహిని కేశవ స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి దివ్య దర్శనం చేసుకున్నారు.
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు.
తెల్లవారుఝామున నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరగా, ఆలయ అధికారులు సక్రమ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన సౌకర్యం కల్పించారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం చెందిన బొండపల్లి వరలక్ష్మి శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకానికి రూ.25,116/-లను విరాళంగా సమర్పించగా, నిడదవోలు పట్టణానికి చెందిన దూరుపూడి శ్రీనివాస్ %-% నాగమణి దంపతులు రూ.10,116/-లను అన్నదాన పథకానికి అందజేశారు.
ముక్కోటి ఏకాదశి పర్వదినాన జిల్లా దేవదాయ శాఖాధికారి / సహాయ కమిషనరు (దేవదాయ ధర్మదాయ శాఖ), అమలాపురం వారు ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. స్వామివారికి అర్చకులు ఖండవల్లి శేషాచార్యులు ప్రత్యేక పూజలు ఆలయ వేద పండితుల అవధాని వేదమంత్రాలతో ఆశీర్వదించగా ఆలయ అధికారి బి వెంకటరమణమూర్తి స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రం తో సత్కరించారు.భక్తుల రద్దీ, దర్శన విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమాలలో భాగంగా అమలాపురానికి చెందిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కోలాటం భజన మండలి వారు కోలాటం ప్రదర్శన నిర్వహించగా, భక్తులు భక్తిరసంతో తిలకించారు.
మొత్తంగా ర్యాలిలోని జగన్మోహిని కేశవ స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి రోజున ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.

## ఘనంగా కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకలు




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.**
మాజీ డిసిసిబి చైర్మన్, జనసేన పార్టీ ప్రముఖ నేత కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జంగారెడ్డిగూడెం గ్రామ శివారులో జరిగిన ఈ వేడుకలకు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో స్థానిక జనసేన నేతలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాంబాబుని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు గిరిజన గ్రామాల, మెట్ట ప్రాంత అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. రాంబాబు లాంటి నాయకుడు జనసేన పార్టీలో ఉండడం ఆనందదాయకమన్నారు. సుమారు అర్ధ శతాబ్దం పాటు ఈ ప్రాంతాన్ని శాసించినఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ జనసేన పార్టీకి మూల స్తంభం లా ఉండి పార్టీకి అభివృద్ధికి కృషి చేయాలని సువర్ణ రాజు కోరారు. ఆయన వెంట నియోజకవర్గ జనసేన నాయకులు చోడసాని బాపిరాజు, కొత్తపల్లి హరిబాబు, ఉన్నమట్ల సత్య కిరణ్, దొండపాటి బాబు, గుడిసె శివకృష్ణ తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యి రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజన విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరణ్ రాజ్




**రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన 2026 యూటిఎఫ్ డైరీ, వాల్ క్యాలెండర్ , జి.ఓ. పుస్తకాలను రంపచోడవరం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరణ్ రాజ్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్య అభివృద్ధికి ప్రధాన ఆయుధమని, ఆ విద్యను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గిరిజన పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో, బాధ్యతతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన సూచించారు.ఉపాధ్యాయ సంఘాలు విద్యారంగ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోలవరం జిల్లా అధ్యక్షులు జి.విశ్వరాజ్,
ప్రధాన కార్యదర్శి కె కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ వై. విల్సన్ బాబు,జిల్లా కార్యదర్శి కె.సూరిబాబు, డి మహేష్ పాల్గొన్నారు.

## నారాయణపురం వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశికి పోటెత్తిన భక్తులు



**పెన్ పవర్, ఉంగుటూరు నవంబర్ 30:** వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా నారాయణపురంలో శ్రీదేవి భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తెల్లవారుజామునుంచే పోటెత్తారు. స్వామివారి దర్శనార్థం నారాయణపురం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.
ఈ ఆలయంలో భక్తులకు శంఖు తీర్థం వితరణ చేయడం ప్రత్యేక విశిష్టతగా నిలుస్తోందని ఆలయ అర్చకులు అయ్యప్ప వెల్లడి చేశారు. రాష్ట్రంలో మంగళగిరి తరువాత శంఖు తీర్థం వితరణ పొందుతున్న ఆలయంగా నారాయణపురం వెంకన్న ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.
భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి పర్యవేక్షించారు. ఇదే సందర్భంలో ఉంగుటూరు శివాలయం, చేబ్రోలు వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో కూడా ముక్కోటి ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## న్యాయ సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన.. ఎస్సై డి. రామ్ కూమార్

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 30:**విద్యార్థులు కేవలం జ్ఞానం, విజ్ఞానం కోసమే నిరంతరం శ్రమించాలని, లేనిపోని వ్యసనాలతో, తప్పుడు మార్గంలో ప్రయాణిస్తూ జీవితాలను నాశనం చేసుకోవద్దని సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం విద్యార్థులకు న్యాయ సంరక్షణ చట్టాలపై డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై డి. రామ్ కుమార్ మాట్లాడుతూ తప్పు చేశాక, తెలియక చేశాం, వదిలేయండి అంటే అవ్వదని తప్పుకు తగ్గ శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంరక్షణ చట్టాల పైన, వ్యసనాలకు బానిసైతే జరిగే పరిణామాల పైన, అమ్మాయిల పైన చెడుగా ప్రవర్తిస్తే వచ్చే శిక్షల పైన అవగాహన తప్పనిసరి ఉండాలని అనంతరం పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై, అమ్మాయిలపై తప్పుగా ప్రవర్తిస్తే, పడేటటు వంటి శిక్షలపై అవగాహన కల్పించారు. తప్పు చేస్తే చట్టం నుండి తప్పించుకునే పరిస్థితి లేదని తెలిపారు. మహిళపై దాడులు, లైంగిక వేధింపులు, పోక్సో చట్టంపై విద్యా ర్థులకు వివరించారు. డిసెంబర్ 31 రాత్రి విద్యార్థులు బైక్ రేసులు మద్యం సేవించి వాహనాలు నడిపతే అవసరమైన గొడవలు వెళ్లి పోలీస్ కేసుల్లో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.



## శృతి మించితే చర్యలు తప్పవు: ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువత శృతి మించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు మంగళవారం హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు. వేడుకల పేరిట గుండాట, పేకాట, కోడిపందాలు నిర్వహించిన, ప్రోత్సహించిన అట్టివారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, అర్ధరాత్రి వేళల్లో వీధులలో ప్రజలను ఇబ్బంది పడే రీతిలో సైలెన్సర్ల తీసివేసి పెద్ద శబ్దాలు చేయరాదని, బాణసంచా కాల్చరాదని, పేలుడు సామాగ్రి వాడరాదని అన్నారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ ఐ విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే రీతిలో ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# వైకాపాది విధ్వంసకర పాలన... కూటమిది సంక్షేమ పాలన

- తాము యువతకు లాప్ ట్యాప్‌లు ఇస్తుంటే వైసిపి కత్తులు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , రుడా చైర్మన్ బోడ్డు వెంకట రమణ విమర్శలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** గత వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం విధ్వంసకర పాలన సాగించిందని, వైకాపా పాలన పట్ల వ్యతిరేకతతో ప్రజలు ఇంటికి సాగనంపారని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందించడం జరుగుతోందన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 2025లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులతో ముందుకు వెళ్లిందన్నారు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఒ ఏడాదిలోనే రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కించిందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, ఆడబిడ్డల కోసం ప్రత్యేక నిధులు పథకాలకు వేల కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయంగా సుమారు 10 వేల కోట్ల రూపాయలు చెల్లించటం, పెన్షన్లకు గత 18 నెలల్లో దాదాపు 50 వేల కోట్లు ఖర్చుచేయటం ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రుడా చైర్మన్ బోడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్త్రీ శక్తి , నేతన్నలకు భరోసా, ఆదరణ-3 వంటి పథకాల తో మహిళలు, కార్మికులు, సంప్రదాయ వృత్తిదారులకు ఆర్థిక బలాన్ని కల్పించడం జరిగిందన్నారు. 2025లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 11.28 శాతానికి పైగా నమోద్కైందని, ఇది పెట్టుబడులు , ప్రాజెక్టుల స్థాపనకు సంకేతమన్నారు. రహదారుల మరమ్మతులకు సుమారు 1000 కోట్లు, కొత్త రహదారుల నిర్మాణానికి 3 వేల కోట్లు ఖర్చుచేసి కనెక్టివిటీని కూటమి ప్రభుత్వ మెరుగు పరిచిందన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. పోలీసు కానిస్టేబుళ్ల నియామకం చేసి రూ. 4,500 ఉన్న స్టైఫండ్ ను రూ. 12,500 లకు పెంచరన్నారు. తాము తాము యువత చేతిలో ల్యాప్ ట్యాప్‌లు పెడుతున్నామని, వైకాపా వారు కత్తులు పెట్టడం దారుణమన్నారు. వాట్సాప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్, ఈగల్ టాస్క్ ఫోర్స్ మాదకద్రవ్యాలపై యుద్ధం, క్రైమ్ రేటు తగ్గింపు ఇవన్నీ ప్రజలకు పారదర్శక పరిపాలనను నిర్మించాయన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 30:** ప్రతి వాహనం పరిమితికి మించి వేగంగా వెళితే చర్యలు తప్పవని జీలుగుమిల్లి ఎస్సై వి క్రాంతి కుమార్ సూచించారు. మంగళవారం జీలుగుమిల్లిలో పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారి 516 డి పై వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లారీలలో ఓవర్ లోడు వేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. జాతీయ రహదారిపై వేగ నియంత్రణ బోర్డులు చూసుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. రవాణా చేస్తున్న సరుకు పత్రాలు సక్రమంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి హెల్మెట్లు ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి%స్త్ర% డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. రహదారి నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదేవిధంగా మండల ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు .డిసెంబర్ 31 రాత్రి రోడ్లపై రేష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేయకూడదని సూచించారు. డీజే లు ఏర్పాట్లు చేయాలనుకుంటే అనుమతులు తప్పనిసరి అని అన్నారు .పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్సై వి క్రాంత్ కుమార్ సూచించారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31న పంపిణీ : కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్. సత్యనారాయణ




**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 30:** జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక రోజు ముందు గానే డిసెంబర్ 31వ తేదీన నిర్వహించనున్నట్లు కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి నగరంలోని సచివాలయ ఉద్యోగులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జనవరి 1వ తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద అవ్వతాతలు, దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితర పింఛనుదారులకు డిసెంబర్ 31వ తేదీననే పింఛన్ల పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయ సిబ్బంది పింఛనుదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేస్తారని తెలిపారు. పించన్లు పంపిణీ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్,టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ సీతారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు రెడ్ క్రాస్ సహాయం




**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 30:** ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంభానికి సహాయం చేసింది. డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు జగడం నానిబాబు దంపతులకు నిత్యావసర సరుకులు, టార్పాలిన్, వంట సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ(ఢిల్లీ నారాయణ) మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి తగిన న్యాయం చేస్తామన్నారు. ఆపద సమయంలో ప్రతి ఒక్కరూ ఆపన్న హస్తం అందించి ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నేల కిషోర్, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నల్లా నరసింహ మూర్తి, రేవు రమేష్, పెయ్యల చిట్టిబాబు, కోలాటి సత్యం, చిల్లా కృష్ణ, బీర వరదరాజు, కాంద్రేగుల వెంకటేశ్వరరావు, వస్కా గోవిందరాజులు , ఆర్ ఐ విశ్వనాధ్, విఆర్వో సుష్మ,అంగన్వాడీ వర్కర్ రేవు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 30:** కాట్రేనికోన మండలం గెద్దనపల్లి పంచాయతీ చింతల మెరక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి వారి కి ఉదయం 4గంటలనుండి ఉత్తర ద్వార దర్శనం పంచామృత అభిషేకం సీతారామస్వామి కళ్యాణం అలాగే సహస్ర చామంతి పూలతో తులసి పూలతో సహస్ర పూజా కార్యక్రమం పూర్తయింది ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఆకొండి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఆణివిళ్ల పవన్ కూమార్ శర్మ పూజ కార్యక్రమాలు ఎంతో ఘనంగా జరిగాయి జైశ్రీరామ్.

# పోలీసు సూచనలు. హద్దులు దాటితే కఠిన చర్యలు



- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్
- హెచ్చరిక హెచ్చరిక

నూతన సంవత్సర సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన సమయం ముగిసిన వెంటనే మద్యం షాపులు, బార్లు, రెస్టారెంట్లు విధిగా మూసి వేయాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై చట్ట ప్రకారం భారీ జరిమానాలతో పాటు, వారం రోజుల వరకు జైలు శిక్ష విధిస్తామన్నారు. మద్యం సేవించిన వారు ఆల్కహాల్ లెవెల్ 30 శాతం కంటే తక్కువ ఉన్నప్పుడు బయటికి వెళ్లాలని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు చేస్తామన్నారు.

బైకులపై విన్యాసాలు, రేసింగ్ లు చేసిన వారిపై షీట్లు తెరుస్తామని,

హైవేలపై , రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, జిగ్ జాగ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.

మైనర్ అబ్బాయిలు , అమ్మాయిలు తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుండా రాత్రి సమయంలో తిరగరాదన్నారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో కేక్ కటింగ్ లు, మందు గుండు సామాగ్రి కాల్చడం పూర్తిగా నిషేధమన్నారు. అర్ధరాత్రి 01:30 గంటల తర్వాత రోడ్లపై సరైన కారణం లేకుండా తిరగరాదన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో ఈవెంట్‌ల వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త ,, బాధ్యత వహించాలన్నారు.

అర్ధరాత్రి వేళ రోడ్లపై వేడుకలకు అనుమతి లేదని, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వేడుకల్లో సౌండ్ సిస్టమ్‌లు, లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధమని ,శబ్ద కాలుష్యంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, శక్తి టీం బృందాలను మఫ్టీలో రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవడానికి జిల్లా పోలీసులు అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లను, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, సైలెన్సర్ లేకుండా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అన్ని ప్రధాన రహదారులు, ముఖ్యమైన జంక్షన్ల వద్ద "పికెట్ లు, చెక్‌పోస్టులు" ఏర్పాటు చేస్తామని తెలిపారు. "టు వీలర్, ఫోర్ వీలర్ వాహనాలతో ప్రత్యేక గస్తీ" ఏర్పాటు చేశామని అన్నారు. న్యూ ఇయర్ వేడుకల ముసుగులో పేకాటలు, కోడి పందాలు, జూదము వంటివి నిర్వహించిన, ఆడినా, అశ్లీల నృత్యాలు నిర్వహించిన వారిపై ప్రత్యేక బృందాల తో రైడ్ లు నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తామన్నారు. పోలీసు సూచనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని, హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పుట్టి పెరిగింది అమెరికాలో సాంస్కృతి సాంప్రదాయాలను పుణికిపుచ్చుకున్న కవలలు



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 30:** పుట్టి ఒఎరిగింది అమెరికాలో తెలుగు సాంప్రదాయ లపై మక్కుతో కర్నాటక సంగీతంలో ప్రావీణ్యం సంపాదించారు. వారిద్దరు కవలలు. పుట్టిపెరిగింది అమెరికాలో, కాని భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను పుణికిపుచ్చుకున్నారు. కర్నాటక సంగీతంలో ప్రావీణ్యం సంపాదించారు. వారి ఇరువురే ఉపాధ్యాయుల శృతి, శ్రేయలు. వారు ఇరువురు ముత్తాత అయిన కొత్తూరి సత్యనారాయణమూర్తి (చిట్టిబాబ) స్వగ్రామమైన మాచవరం శివారు. కోఠివారి అగ్రహారంలో సంగీత గాత్ర కచేరి ఇవ్వాలని ఎన్నాళ్ల నుండో అనుకుంటున్నారు. స్థానికంగా ఉన్న శ్రీ భువనేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం ఇందుకు వేదిక అయ్యింది. అక్కచెల్లల్ల ఇరువురు ఆలపించిన త్యాగర్యాయ కీర్తనలు, కర్నాటక సంగీతం అందరిని అలరించింది. గ్రామస్తులు వారి కర్నాటక సంగీతం విని సంతోషం వ్యక్తం చేసారు.

## మందపల్లి శనీశ్వరస్వామి దేవాలయంలో పర్వదినాల ఏర్పాట్లపై ధర్మకర్తల మండలి సమావేశం



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్ 30:** మందపల్లి ప్రసిద్ధ శనీశ్వరస్వామి దేవాలయంలో రానున్న పండుగలు, పర్వదినాల నిర్వహణపై ప్రత్యేక దృష్టితో ధర్మకర్తల మండలి మంగళవారం సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి ఆలయ ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, మాజీ ఆలయ చైర్మన్ చింతం కృష్ణమోహన్‌తో పాటు ప్రముఖులు హాజరయ్యారు.పండుగ రోజుల్లో ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలనే అంశంపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక హారతులు, సంప్రదాయ ఆచారాలు యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు క్యూలైన్ నిర్వహణ, త్రాగునీరు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా చింతం కృష్ణమోహన్ మాట్లాడుతూ, ఆలయ ప్రాచీన సంప్రదాయాలు, ఆచారాలను కట్టుదిట్టంగా పాటిస్తూ భవిష్యత్తులోనూ అవి కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అధికారులు, ఉద్యోగులు, ధర్మకర్తలు భక్తుల పట్ల ఎంతో మర్యాదగా వ్యవహరిస్తున్నారని కొందరు భక్తులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కొత్తపేటకు చెందిన ఓ మెడికల్ షాపు యజమాని ఆలయ దర్శనం అనంతరం తన కుటుంబంలో శుభఫలితాలు చోటుచేసుకున్నాయని, పిల్లలకు చదువులో మంచి ఫలితాలు వచ్చాయని ఉదాహరణగా పేర్కొన్నారు.అలాగే ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్వచ్ఛంద సేవకుల సహకారంతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. పండుగ రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని చర్చించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అభిప్రాయపడ్డారు.ఆలయ ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు ముందుచూపుతో ఆలయ అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ, ధర్మకర్తల మండలితో కలిసి పండుగల నిర్వహణను మరింత సక్రమంగా చేపడతామని తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఆలయ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా, భక్తిశ్రద్ధలతో పర్వదినాలు జరగేందుకు దోహదపడతాయని ధర్మకర్తలు పేర్కొన్నారు.

## కొత్తపేట డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కాండ్రేగుల వెంకటేశ్వరరావు కు సత్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 30:** స్థానిక ఎమ్మార్సీలో జరిగిన ఎస్ టి యు అంబాజీపేట మండల శాఖ అధ్యక్షుడు కుంపట్ల సుబ్బారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

కొత్తపేట డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి గా నియమితులైన కాండ్రేగుల వెంకటేశ్వరరావు అభినందించారు. ఎస్టియు జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కారుపల్లి కళ్యాణ్ బాబు, జిల్లా ఆర్థిక కార్యదర్శి కుడిపూడి హేమంత్ శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సరిదే సత్య పల్లంరాజు,ఈ కార్యక్రమంలో అంబాజీపేట మండల విద్యాశాఖ అధికారి మోకా ప్రకాష్,రాష్ట్ర కన్వీనర్ బోనగంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిఎన్ఎం షరీఫ్, బల్ల శివ, మట్టా ధనలక్ష్మి, కుసుమే నాగ శ్రీదేవి, లలిత రాజీ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

ఎమ్మెల్యే మద్దిపాటి.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.** యువత క్రీడల పై దృష్టి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మండలంలోని వేళ్ళ చింతల గూడెం గ్రామంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని ఆర్ అండ్ యం వ్యవస్థాపక అధ్యక్షులు మధు కృష్ణ, సంబరాల కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే మద్దిపాటి సహకారంతో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే వెంకట్రాజు, రంగా మధు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఘంటా మధు కృష్ణ లు మంగళవారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మనిషి యాంత్రిక జీవనాన్ని అవలంబిస్తున్నారన్నారు. క్షణం తీరిక లేకుండా బిజీగా గడుపుతూ అనారోగ్యానికి గురవుతున్నారు అన్నారు. మనిషి ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆటలు ఆడాలన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు మనిషిని ఉన్నతమైన స్థితిలో నిలబెడతాయన్నారు. క్రీడలలోరాణించి ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాలను పొంది అభివృద్ధి చెందారు అన్న విషయాన్ని గుర్తు చేశారు. మారుమూల వేళ్ళ చింతల గూడెం గ్రామంలో మధు కృష్ణ, సంక్రాంతి సంబరాల కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న ఈ పోటీలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు, పండుగ సందర్భంగా యువత దృష్టి పెట్టకుండా ఉండడానికి ఈ క్రీడలు దోహదపడతాయన్నారు. ఐదేళ్లుగా మధు కృష్ణ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో రకరకాల పోటీలను ఏర్పాటు చేసి యువతను ఉత్తేజ పరచడం ఆనందదాయకం అన్నారు. ఇక్కడ జరుగుతున్నటువంటి సంక్రాంతి సంబరాలను చూసి పలువురు ఆదర్శంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సాంప్రదాయం ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్రికెట్ బ్యాట్ చేత పట్టుకుని ఆట ఆడి చూపరులను ఉత్తేజపరిచారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మధు కృష్ణ మాట్లాడుతూ గోపాలపురం, కొవ్వూరు, పోలవరం, చింతలపూడి, ఉంగుటూరు నియోజక వర్గాల పరిధిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు లక్ష రూపాయలు, ద్వితీయ స్థానానికి 75000, తృతీయ స్థానానికి 50వేల రూపాయలు నగదు బహుమతి అందించనున్నామన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు 10000 రూపాయలు, ఉత్తమ బ్యాట్సమెన్ కు 5000, ఉత్తమ బౌలర్ కు 5000 రూపాయలు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము, హెూత రాజా,నాగేంద్ర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై మండల వైసీపీ నాయకులు ఫిర్యాదు



**వై రామవరం, పెన్ పవర్,డిసెంబర్ 30 :** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై మండల వైసీపీ నాయకులు వై. రామవరం పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ భాస్కర్ పై అసత్య ఆరోపణలు చేసిన, ఏక వచనం తో సంబోధించిన స్థానిక ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని వై. రామవరం పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి ఫిర్యాదు చేయడం జరిగిందని వైసీపీ నాయకులు తెలిపారు. అసందర్భంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అసత్య ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 351, 353, 356 ప్రకారం మరియు 2008 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం క్రింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదుల పేర్కొన్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కథనాలను పరిగణన లోనికి తీసుకొని ఎమ్మెల్సీకి రక్షణ కల్పించాలని, ఎమ్మెల్యే పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల పేర్కొన్నారు.

## బాలబాలికలకు తల్లిదండ్రులు బలమైన పౌష్టికాహారాన్ని అందించాలి

రాజపూడి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పూజ




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 30 :** జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంగళవారం మెగా మెడికల్ మరియు కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. బాల బాలికలు ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రతి సంవత్సరం శ్రీ ప్రజ్ఞ స్కూల్, కాలేజ్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చైర్మన్ బండారు నాగబాబు తెలిపారు. క్యాంప్ లో రాజపూడి పి హెచ్ సి ప్రధాన వైద్యులు డాక్టర్ ఎన్.పూజ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ విద్యార్థులలో రక్త హీనత ప్రభావితం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, తల్లిదండ్రులు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. రాజేశ్వరి రామకృష్ణన్ కంటి ఆసుపత్రి సిబ్బంది విద్యార్థుల దృష్టి లోపాలను పరీక్షించి తల్లిదండ్రులకు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, వైద్య సిబ్బంది ఎంపీహెచ్ ఈఓ ఉమామహేశ్వరావు, సిబ్బంది శంకర్, లక్ష్మీ, మౌనిక, వరలక్ష్మి, మంగ, గంగరాజు, గోవిందరావు, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, హై స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ టి.నాగలక్ష్మీ, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్, మహేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన

* సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్.. : జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడ పెన్ పవర్,డిసెంబర్ 30 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 2025 సంవత్సరంలో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్‌గా అమలు చేసిందని నవీన్ కుమార్ వెల్లడించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించగా, 'దీపం%-%2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మంది లబ్ధిపొందారని చెప్పారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పథకం కింద రికార్డు స్థాయిలో రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్లు అందజేశామని పేర్కొన్నారు.కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా అభివృద్ధికి కూడా పెద్దపీట వేసినట్లు ఆయన తెలిపారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుని, 16.13 లక్షల ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమ మైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతూ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.6,310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించిన చెల్లింపులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రక నిర్ణయమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచడంతో పాటు, హంద్రీనీవా కాలువ విస్తరణను 100 రోజుల్లో పూర్తి చేసినట్లు వెల్లడించారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయడంతో నేరాల రేటు గణనీయంగా తగ్గిందని చెప్పారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు కేటాయించడంతో పాటు, 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్‌కు తీసుకువచ్చామని ఆయన హర్షం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని జ్యోతుల నవీన్ కుమార్ స్పష్టం చేశారు.

## అగ్ని ప్రమాద బాధితురాలకు మానవతా సహాయం.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ప్రధాన ధ్యేయం అని ఆ సంస్థ మండల శాఖ చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన సాయిల లక్ష్మమ్మ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలి బూడిదయింది. విషయం తెలుసుకున్న మానవత సభ్యులు బాధితులను కలిసి నిత్యవసర వస్తువులు, వస్త్రాలు తో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ నెల్లి చంద్రశేఖర్, సంస్థ మాజీ అధ్యక్షులు పప్పు సత్య కృష్ణారెడ్డి, కార్యదర్శి జుత్తుక సూర్యచంద్రం, కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 30:** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారు తిరుమలాయపాలెం వెళ్లే రోడ్డులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.13200 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. జగ్గంపేట మండల గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించినట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జూదాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు.

# భక్తి శ్రద్ధలతో ఏకాహం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 30:** జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామంలో శ్రీగురుదత్త శిరిడి సాయి వీరాంజనేయ సహిత విఘ్నేశ్వర స్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా గ్రామం మంచి కోసం, లోక కళ్యాణార్థం 8 గ్రూపులతో 24 గంటలు నిర్విరామంగా భజనా కార్యక్రమాలు నిర్వహించారు. ఎనిమిది గ్రూపుల భజనా సమాజం వారు మంగళవారం ఉదయం 6గంటలనుండి బుధవారం ఉదయం 6గంటల వరకు నిర్వీరామం గా 24 గంటల వరకు వివిధ భక్తి గీతాలతో బజనా కార్యక్రమం కొనసాగించారు. భజనా సమాజం వారికి భోజన సదుపాయం అన్ని వసతులు ఏర్పాటు చేసారు. ఈ భజనా కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భజన సమాజం వారు, వారి గురువుల పర్యవేక్షణలో నేర్చుకున్న భక్తి గీతాలను ఒకరికి ఒకరు పోటీతత్వంతో భక్తి భావనతో ఆలపించారు. అనంతరం దేవి సెంటర్ భజన సంఘం వారు లక్ష్మీ కన్నా గురువును పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. మిగిలిన భజన సమాజం వారు వారి గురువులను పూలమాలలతో సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ పెద్దలు, నాయకులు, పాల్గొన్నారు.

## గోవిందా... గోవిందా...

* ఉత్తర ద్వారా దర్శనంలో భారీగా పాల్గొన్న భక్తులు
* గోవింద నామస్మరణతో మర్మోగిన తాళ్లూరి మఠం



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,30**

గోవిందా ..గోవిందా అన్న నామం తో ముక్కోటి ఏకాదశి పర్వదినం భక్తులతో కటకట లాడింది. దాంతో గోవింద నామస్మరణతో తాళ్లూరి మఠం మారుమరోగింది. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామం మఠం లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం మంగళవారం భక్తులతో కటకలాడింది. ఉత్తర ద్వార దర్శనం ద్వారా దైవ దర్శనం చేసుకునేందుకు వేకువ జామునే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త సీతారాముడు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు . గరుక్మంతుడు వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఈ పూజలు తిలకించేందుకు తెల్లవారుజాము నాలుగు గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం ద్వారా ఆలయ ప్రవేశం చేసి భక్తులు తీర్థ ప్రసాదాల స్వీకరించారు. స్వామివారికి నైవేద్యంగా పులిహెూర ఆనవాయితీ ఈ పులిహెూర ఏ ఆలయంలో లేని విధంగా అతి రుచికరంగా ఉండడంతో భక్తులు పులిహెూర కోసం ఎగబడి మరీ ప్రసాదం స్వీకరించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని గ్రామ పురవీధుల గుండా హంస వాహనం, గరుడ వాహనం, పల్లకి వాహనం, హనుమంతు వాహనం, సర్ప వాహనం తదితర వాహనాలపై ఊరేగింపు నిర్వహించారు. దాంతో గ్రామం గోవింద నామస్మరణతో నార్మోగింది. ఈ వేడుకల్లో గ్రామ నాయకులు, పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు గ్రామ, గ్రామ ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో తులసి డెంటల్ క్లినిక్ ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 30 :** జగ్గంపేటలోని రిజిస్టర్ ఆఫీస్ వెనుక వీధిలో తులసి డెంటల్ క్లినిక్ మంగళవారం ప్రారంభమైంది. టిడిపి జగ్గంపేట మండలం అధ్యక్షుడు జీనుమణి బాబు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. దంత వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి, డాక్టర్ మురళీకృష్ణ సారధ్యంలో అతి తక్కువ ఫీజులతో పేదలకు మెరుగైన దంత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన తులసి డెంటల్ క్లినిక్ ను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 30:** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మేడిబోయిన శ్రీను, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, పాట్టంశెట్టి రమేష్, అంకం ఓం, మేడిబోయిన గంగా, సత్తి సోమరాజు, పల్లా ప్రసాద్, అడబాల వీరబాబు, రెళ్ల ప్రసాద్, గండికోట శ్రీను నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 30 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గల గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పెద్దాపురం పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీకృష్ణ మందిరం, రామాలయాలు, కట్టమూరు శ్రీకేశవ పట్టాభిరామస్వామి, తొలి తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామి, జగన్నాథస్వామి, జి. రాగంపేట వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తిరుమంజనం, విష్ణుసహస్రనామ, భగవద్గీత పారాయణాలు, తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.

# కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న నీరుకొండ..

**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 30:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా భారతీయ జనతా పార్టీ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు కార్యక్రమంలో అత్యంత వైభవంగా సాగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు నిరుకొండ వీరన్న చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి నాడు అందరూ తిరుమలకు కట్ట వెళుతూ ఉంటారని తాను కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎప్పుడు దర్శించుకుంటానని స్వామి వారు చాలా మహిమగల స్వామి వారిని ఆయన్ని కోరుకుంటే కోరికలు తీరుస్తారని అందుకునే ఆయనకు కోరిన కోరికలు తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి అని పేరు వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ల ఆది విష్ణు, తగరంపూడి గణపతి, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

- ఐ.పోలవరం గోవిందగిరిపై శ్రీవేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**రంపచోడవరం, పెన్ పవర్ డిసెంబర్ 30 :**
రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరిపై ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీవేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళబొజ్జిరెడ్డి దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పార్థస్వామి, శ్రీ మణికంఠస్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వార దర్శనంలో సుమారు 5,000 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు శ్రీవారి సేవకులు అన్నప్రసాద వితరణ చేపట్టారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు రూపు సాయి, ఆలయ సిబ్బంది, శ్రీవారి సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు. భక్తులు తీర్థ, ప్రసాదాలు స్వీకరించి ఆనందోత్సాహాలతో స్వామివారి దర్శనం చేసుకున్నారని గోవిందగిరి శ్రీవారి సేవా బృందం సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు తప్పనిసరి అడ్డతీగల ఎస్సై బి.వినోద్..




**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 30** : రేపు రాబోవు నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, అడ్డతీగల ఎస్సై బి. వినోద్ ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ సూచనల మేరకు అడ్డతీగల పరిధిలో కఠిన భద్రతా చర్యలు అమలు చేస్తామని ఎస్సై వినోద్ తెలిపారు. అశ్లీల ప్రదర్శనలు, నగ్నతకు తావులేదని, అన్ని కార్యక్రమాలు నిర్దేశిత సమయానికే ముగియాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధమన్నారు.
యువత బైక్, కారు రేసింగ్‌కు దూరంగా ఉండాలని, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణ కోసం బాణసంచా కాల్చడం నిషేధమని, డీజే శబ్దానికి పరిమితులు ఉంటాయని ఎస్సై వినోద్ తెలిపారు . ముందస్తు అనుమతి లేని ర్యాలీలు, ఊరేగింపులు నిషేధమని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్సై బి వినోద్ అన్నారు.
అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంటాయని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పని జరగాలా! సొమ్ము చెల్లించాల్సిందే

- తాసిల్దార్ కార్యాలయం పనితీరు
- మండిపడుతున్న ఎంపీటీసీ
- సర్వసభ్య సమావేశంలో తాసిల్దార్ పై రసాభాస




**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 30:** తాసిల్దార్ కార్యాలయంలో పని జరగాలంటే సొమ్ము చెల్లించాల్సిందే అంటూ గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన బత్తుల వీరబాబు అనే ఎంపీటీసీ మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, తోపాటు నాయకులు అధికారుల మధ్య వాపోయారు. తనకు 81 సెట్టు భూమికి గాను 75 సెంట్లు మాత్రమే ఆన్లైన్ చూపించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నా భూమి మరొకరు భూమిలో ఆన్లైన్ గా చూపడం అధికారుల తప్పు కాదని ఎద్దేవ చేశారు. ఎంతోకాలంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రయోజనం కనరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ ప్రమేయము లేకుండా గ్రామ రెవెన్యూ అధికారికి తెలియకుండా ఇలా జరుగుతుందా? వారికి తెలియకుండా జరిగితే హైవేపై ఎకరం నా పొలంలో ఆన్లైన్ చేయించమనండి 50 లక్షలు ల ఇస్తాను అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు కార్యాలయానికి చుట్టూ తిరిగిన ప్రయోజనం రాటల్లేదని అనేక మార్లు సర్వే చేయించిన ఉపయోగం రావడం లేదని వాపోయారు. ఒక ప్రజా ప్రతినిధి గ్రామ లో జ చెల్లించాల్సిందే అన్నట్లు ఉందని వాపోతున్నారు. తక్షణమే మా భూమి నా పేరున పూర్తిగా ఆన్లైన్ చూసే విధంగా చర్యలు తీసుకోకపోతే కార్యాలయం ముందు టెంట్ వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలి.



- మద్యం సేవించి,వాహనాలు నడిపినా,అల్లరి చేసినా కఠిన చర్యలు.
- జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై.ఆర్.కె శ్రీనివాస్ హెచ్చరిక.

**కిర్లంపూడి, పెన్ పవర్, 30:** నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా గడుపుకోవాలని కిర్లంపూడి,జగ్గంపేట, గండేపల్లి, మండలాల ప్రజలకు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్ కె శ్రీనివాస్ ప్రజలకు,యువతకు విజ్ఞప్తి చేశారు మంగళవారం సాయంత్రం కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో కిర్లంపూడి ఎస్సై, జి. సతీష్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.
ముందుగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ
2026 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని డిసెంబర్ 31అనగా బుధవారం రాత్రి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, బైకులపై సైలెన్సర్ తొలగించి తిరిగినా , మద్యం సేవించి వాహనాలు నడిపినా, అల్లరి చేస్తూ రోడ్ల మీద తిరిగినా చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
జగ్గంపేట సర్కిల్ పరిధిలో ప్రత్యేకంగా స్పెషల్ టీములు ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . రోడ్డు మధ్యలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం నిషేధించడం జరిగిందన్నారు. నూతన సంవత్సర వేడుకల్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని తెలియజేసారు. ఈ సందర్భంగా తెలియజేసారు.

# సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి.

గంగవరం మండలం యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుజ్జిదొర రామకృష్ణారెడ్డి డిమాండ్.




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** 2010 విద్యాహక్కు చట్టం కంటే ముందుగా నియమితులైన సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, టెట్ పేరుతో ఉపాధ్యాయులను మానసిక క్షోభ కు గురి చేయడం తగదని గంగవరం మండలం యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కారం బొజ్జి దొర, చదల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం
స్థానిక ఎంపీపీ స్కూల్ లో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఉపాధ్యాయులు అనేక మానసిక క్షోభకు గురవుతూ స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం లేదని ఆశ్రమ పాఠశాలలో రాత్రి 9 గంటలకు అర్ధరాత్రి 12 గంటలకు ఉదయం 6 గంటలకు ఫోటోలు అప్లోడ్ చేయమని వేధించడం తగదని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరగాలని అప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని వారన్నారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు రుక్మిణి దేవి గౌరవ అధ్యక్షులు సిహెచ్ రాంబాబు దొర కోశాధికారి సత్య కిరణ్ రెడ్డి జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు వెంకన్న దొర కారం లక్ష్మి కారం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పట్టాభి సీతారామ మందిరంలో ఏకాహం.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 30:** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో సుందరంగా సుమారు 40 లక్షల రూపాయలు వ్యయం తో నిర్మించిన శ్రీ పట్టాభి సీతారామ మందిరంలో ఏకాహం కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 59 వ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మందిరంలో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏకాహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ పట్టాభి సీతారాముల వారిని అధిక సంఖ్యలో గ్రామ భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించికుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని భజన మండలి సభ్యులకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.



## ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి. ఎమ్మెల్యే మద్దిపాటి




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.** ఉపాధ్యాయుల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు క్యాలెండర్, డైరీ లతోపాటు ఉపాధ్యాయుల వివిధ జీవోల పుస్తకాన్ని అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పులపాకులు గంగరాజు, సనపల రాజశేఖర్, దేవరపల్లి, గోపాలపురం మండల కార్యవర్గ సభ్యులు మానేపల్లి గణేష్ నాథ్, నీరుకొండ సాయిబాబా, బోడ వెంకటలక్ష్మి, రాపాక బాబురావు, నేల పాల నాగ దుర్గారావు, కాగితపు శ్రీనివాస్, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ు

## శ్రీ మోదకొండమ్మ ఆలయం షేడ్ నిర్మాణానికి కంబాల రెండు లక్షలు రూపాయలు విరాళం..



**కోరుకొండ, పెన్ పవర్, డిశంబర్ 30:** కోరుకొండ మండలం శ్రీరంగం పట్నం గ్రామంలోని శ్రీ మోదకొండమ్మ ఆలయం వద్ద షేడ్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు విరాళం సోమవారం రాత్రి అందజేశారు. శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాశ్వత షేడ్ నిర్మాణానికి కంబాల శ్రీనివాసరావు గతంలో 13 లక్షలు రూపాయలు విరాళం ప్రకటించారు. మొదట విడతగా గతంలో లక్ష రూపాయలు అందజేశారు. తాజాగా మరో రెండు లక్షలు రూపాయల విరాళం చెక్కును గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులు, గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరంగపట్నం సొంత కుటుంబం లాంటిదని, అక్కడ ప్రజలు గ్రామంలో ఏ పండుగ జరిగిన కలిసికట్టుగా, భక్తి శ్రద్ధతో జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొంటారు..

## నకిలీ పత్రాలతో ఉమ్మడి ఆస్తి ని విక్రయించడం పై చీటింగ్ కేసు నమోదు

అన్న పై సోదరి అడ్డాకుల అనిత ఫిర్యాదు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** ఒకే తల్లిదండ్రులకు జన్మించిన తోబుట్టులు లేరని, తానోక్కరే సంతానమని (జన్మించినట్లుగా ) రెవెన్యూ అధికారుల వద్ద తప్పుడు సమాచారం ఇచ్చి ఫ్యామిలీ సర్టిఫికెట్ పొంది ఉమ్మడి ఆస్తి కాజేసి తోబుట్టువులను మోసం చేసిన వైనం పై నమోదైన ఫిర్యాదు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతేకాదు నకిలీ దస్తావేజులు సృష్టించి ఆ ఉమ్మడి ఆస్తి ని అమ్మేసిన ఘనుడు తీరు పై చర్యలు కోరుతూ ఇందుకు సంబంధించిన వివరాలతో స్థానిక నాలుగో టౌను ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో అడ్డాకుల అనిత అనే మహిళ ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గాంధీ పురం 3 ప్రాంతానికి చెందిన కడియాల తాతారావు అనే అనే వ్యక్తికి నలుగురు సంతానం కలిగి ఉన్నారు. వారిలో ఒక కుమారుడు రాజశేఖర్ తోపాటు, ముచ్చీ సత్య భారతి, గొంప లలిత, అడ్డాకుల అనిత అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరందరికీ వివాహాలు జరిగాయి. వీరి తండ్రి కడియాల తాతారావు 6 4 2020 తేదీన మృతి చెందారు. 02 తేదీ మార్చి నెల 2023వ సంవత్సరంలో తన సోదరుడు కడియాల రాజశేఖర్ , తన తల్లి ఈశ్వరమ్మ లు మాత్రమే న్యాయపర హక్కుదారులని తప్పుడు సమాచారంతో ఫ్యామిలీ సభ్యుల సర్టిఫికెట్ ను ( ఎఫ్ ఎ ఎం సి 012303403936) పొందినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నకిలీ సర్టిఫికెట్ ఆధారంతో తన తల్లిదండ్రులకు చెందిన ఉమ్మడి ఆస్తి (తనతో సహా) ని
సుమారు రూ.4 కోట్ల రూపాయల విలువ చేసే భవనాన్ని అక్రమంగా, తన పేరిట బదిలీ చేయించుకున్నాడని, నకిలీ దస్తావేజులు పుట్టించి ఆ ఆస్తి ని రాజశేఖర్ విక్రయించాడని ఆమె పేర్కొంది. జరిగిన మోసంపై కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులను సంప్రదించగా ఆ ఫ్యామిలీ సర్టిఫికెట్ తాము జారీ చేయలేదని, అది నకిలీదని బయటపడిందన్నారు. తమ ముగ్గురి ఆడపిల్లలకి సమాచారం తెలియకుండా తన సోదరుడు రాజశేఖర్ దురుద్దేశ పూరితంగా, ఉమ్మడి ఆస్తిని కాజేసి, నకిలీ పత్రాలతో విక్రయించినట్లు అనిత తన ఫిర్యాదులో తెలిపిందని ఎస్ఐ సతీష్ తెలిపారు. తప్పుడు సమాచారంతో, దురుద్దేశపూర్వకంగా వ్యవహరించి ఉమ్మడి ఆస్తిని కాజేసిన నిందితుడు రాజశేఖర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని , తమకు న్యాయం చేయాలని ఆ ఫిర్యాదులో ఆమె కోరినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ ఫిర్యాదు పై క్రైమ్ నెంబర్ 318(4),336(3),340(2) బి.ఎన్.ఎస్ సెక్షన్లో కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా బాధ్యతాయుతంగా జరుపుకోవాలి..

**కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.ఎస్. మూర్తి..**

**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 30:** ప్రజా శాంతి,భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా

రాబోయే నూతన సంవత్సరం2026 వేడుకలను కోరుకొండ సర్కిల్ పరిదిలో గల మూడు మండలాలు ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మూర్తి విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజా శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు సర్కిల్ పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని

ప్రజలకు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముఖ్య సూచనలు :

డిసెంబరు 31 రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదు.

అని మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం. ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని, డ్రైవింగ్ లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే చర్యలు చేపడతామని హెచ్చరించారు.

అతివేగం, బైక్ రేసింగ్, ప్రమాదకరంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి భారీ శబ్దాలు చేయడం, అనవసరంగా హారన్‌లు మోగించడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తాము. అర్ధరాత్రి నిర్ణీత సమయం వరకే ప్రజలు బయట తిరిగేందుకు పోలీస్ శాఖ తరపున అనుమతించడం జరుగుతుంది.ఆ తరువాత నిబంధనలు ఉల్లంఘిస్తూ బయట తిరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.

మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.కోరుకొండ సర్కిల్పరిదిలోగల మూడు మండలాలలో బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు, తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి, రాత్రి గస్తీ మరియు డ్రోన్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తాము. బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్, డ్యాన్సులు, బహిరంగ పార్టీలు, రంగులు పూయడం, డీజే,లౌడ్ స్పీకర్లతో శబ్ద కాలుష్యం సృష్టించడం నిషేధం.

బహిరంగ ప్రదేశాలు లేదా రహదారులపై పటాసులు, మందుగుండు సామగ్రి కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటాము.పెద్ద సంఖ్యలో గుమిగూడి ప్రజల స్వేచ్ఛ, శాంతికి భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము. మహిళలు, యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మాత్రమే మద్యం విక్రయాలు జరగాలి. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం షాపులు, బార్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయి.ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహించుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ, సమూహాల నియంత్రణ (క్రౌడ్ కంట్రోల్) కోసం తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాము. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటివద్దనే ఆనందంగా జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో ఇరుక్కొని జైలుకు వెళ్లి కుటుంబ ఆనందానికి దూరం కావద్దని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హితవు పలికారు.ఏవైనా అవాంఛనీయ ఘటనలు లేదా ఇబ్బందులు ఎదురైతే వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు. కోరుకొండ సర్కిల్ పరిదిలో గల మూడు




మండలాలు ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సురక్షిత వాతావరణంలో స్వాగతించాలని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మూర్తి ఆకాంక్షించారు మరియు సర్కిల్ పరిదిలో మూడు స్టేషన్ లలో సిబ్బందికు , ప్రజలందరికు మరియు ప్రింట్,ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా మిత్రులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## భద్రతా నియమాలు పాటించాల్సిందే

- అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి
- గంగవరం ఎస్సై వెంకటేష్



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:**రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అడ్డతీగల సీఐ నరసింహమూర్తి ,గంగవరం ఎస్ఐ బి వెంకటేష్ యువతకు సూచించారు. మంగళవారం గంగవరం వై జంక్షన్ లో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి దస్త్రాలు సక్రమంగా లేని వాహన చోదకులకు అపరాధ రుసుములు విధించారు. ఈ సందర్భంగా వై జంక్షన్ లో స్థానిక యువతకు వాహన చోదకులకు రోడ్డు భద్రత నియమాల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ వాహనాలు నడపాలన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పండగల నేపథ్యంలో జూద క్రీడల జోలికి వెళితే పండగల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి సహకరించవద్దని హితవు పలికారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దు అని వివరించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది రాంబాబు, అశోక్, కొండ బాబు తదితరులున్నారు.

## రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే.

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే, వరుపుల సత్యప్రభ



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 30:** రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ల సమర్థ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమంఅభివృద్ధి రెండింట్లోనూ వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయని, ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ సూపర్ హిట్‌గా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లకు పైగా సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6 వేల కోట్లకు పైగా మద్దతు అందించామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.50 వేల కోట్లకు పైగా వ్యయం చేసి పేదలు, వృద్ధులకు భరోసా కల్పించామని అన్నారు.

దీపం2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది మంది పేదవారికి భోజనాలు అందిస్తూ పేదల జీవితాల్లో నమ్మకం పెంచుతున్నామని చెప్పారు. విద్య, ఉద్యోగ రంగాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని అన్నారు. జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనం, గ్రాట్యుటీ అమలు చేశామని పేర్కొన్నారు. 75 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

ఆర్థికాభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం, వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేస్తున్నామని, విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ భారీ పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని వివరించారు.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పోలవరం పనులు వేగవంతం చేయడం, రైతులకు 24 గంటల్లో చెల్లింపులు, గ్రామీణ రోడ్లు, తాగునీటి పనులతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు.

## రావులమ్మ వారి ఆలయ పునర్నిర్మాణం కొరకు అమ్మవారి మాల ధారణ చేసిన పాపారావు.



**ఆలమూరు, పెన్ పవర్,డిసెంబర్ 30;**ఆలమూరు గ్రామ దేవత రావులమ్మ వారి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఆలయ నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు కలుగకుండా అత్యంత వైభవంగా నిర్మాణ పనులు జరగాలనే సంకల్పంతో విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన వంటిపల్లి పాపారావు అమ్మవారి మాల ధరించారు. ఆలయ నిర్మాణం, అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం తిరిగి విజయవాడ అమ్మవారి సన్నిధిలో మాల ధారణ విరమణ చేస్తానని పాపారావు తెలియజేశారు. భారీ వ్యయంతో అద్భుతమైన రాతి నిర్మాణం రూపుదిద్దుకుంటున్న ఈ ఆలయ నిర్మాణానికి ఇప్పటికే వంటిపల్లి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు భారీ విరాళాలు అందించారు. వంటిపల్లి పాపయ్య కుటుంబ సభ్యులు రావులమ్మవారిని ఇలవేల్పుగా కొలుస్తారు. అమ్మవారిని నిత్యం స్మరించే పాపారావు ఈ మాల ధారణతో అమ్మవారి పట్ల ఆయనకున్న విశ్వాసమును తెలియజేస్తుంది. ఇప్పటివరకు విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ శ్రేయస్సు కొరకు అమ్మవారి ఆలయ నిర్మాణంలో కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పాపారావు కోరారు.

## అంగ రంగ వైభవంగా ఆలమూరు జనార్ధన స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**ఫల, పుష్ప అలంకరణతో ఆలయం శోభాయమానం**

**చరిత్రలో ఎన్నడూ చూడని రీతిలో ఉత్సవాన్ని నిర్వహించిన ఆలయ పాలకమండ**

**జనార్ధన స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం**



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 30;**నారద మహర్షి ప్రతిష్టితమైన, సుమారు 5వేల ఏండ్ల చరిత్ర కలిగిన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయం మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భూలోక వైకుంఠాన్ని తలపిస్తూ శోభాయమానంగా దర్శనమిచ్చింది. ఆలయ ప్రాంగణం, అంతరాలయంలో వివిధ ఫల, పుష్పాలతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులకు కన్నుల పండుగ గావిస్తూ చేసిన అలంకరణను చూసి వారంతా పరవశించిపోయారు. వైకుంఠ ద్వార దర్శనానికి భక్త జనం పోటెత్తారు. జనార్ధన స్వామి అత్యంత వైభవోపేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు ప్రముఖులు ఆలయాన్ని దర్శించుకున్నారు. జయ జనార్ధనా... గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. సాయంత్రం దీపోత్సవం, గరుడ వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. విశేష రీతిలో మహిళలు ఆలయానికి విచ్చేసి ఆయా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబును, పాలకమండలి సభ్యులను భక్తులు అభినందించారు.

## రంపచోడవరం నియోజకవర్గాన్ని జిల్లా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉంటాం-ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి
- కొత్త కలెక్టరేట్ వద్ద నేడు పెద్ద ఎత్తున విజయోత్సవాలకు ఏర్పాట్లు

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** రంపచోడవరం నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేసిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడి దేనని, ఆయనకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. మంగళవారం ప్రభుత్వం పోలవరం (రంపచోడవరం) జిల్లాను ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది ఈ నియోజకవర్గ ప్రజల విజయమన్నారు. ఈ ప్రత్యేక జిల్లా ఏర్పాటు ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో స్పష్టమైందన్నారు. ఈ కొత్త జిల్లా ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో మూడు గిరిజన జిల్లాలు ఏర్పడుతున్నాయన్నారు. గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధి పూర్తిగా గిరిజన జిల్లాలలో కేంద్రీకృతం చేయడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాలపై నిర్లక్ష్యం కొనసాగిందని, ఎక్కడా గిరిజనాభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని ఆమె ఎద్దేవా చేశారు. కనీసం గిరిజనులు తమ గోడు చెప్పుకోవడానికి వీలు లేకుండా జిల్లాల పునర్విభజన చేసి రంపచోడవరం నియోజకవర్గానికి తీరని అన్యాయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని అన్నారు. కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు మూడు దఫాలుగా తెలుగుదేశాన్ని దూరం పెట్టిన ప్రజలు ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను రెప రెపలాడించి విజయాన్ని తెచ్చిపెట్టినందుకు చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం రంప చోడవరం నియోజకవర్గం ప్రజల ప్రధాన సమస్యను తీర్చినట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నడుపుతున్న ప్రజా ప్రభుత్వంలో పోలవరం (రంపచోడవరం) జిల్లా ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆమె అన్నారు.జిల్లా ఏర్పాటుకు కాకరకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్తో పాటు ప్రధాని మోదీ చిత్రపటాలకు రంపచోడవరంలో కొత్త కలెక్టరేట్ వద్ద బుధవారం పాలభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు చాటుకుందామని ఎమ్మెల్యే ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక కార్యకర్తలే. వనిత



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 30.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక కార్యకర్తలేనని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి తానేటి వనిత అన్నారు. గోపాలపురం గ్రామ కమిటీ అధ్యక్షుని ఎంపిక మంగళవారం రాత్రి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఇన్చార్జ్ వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా సీనియర్ నేత ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ని అభినందించారు. గోపాలపురం లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వనిత మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసం మోహన్ రెడ్డి, సాలి వేణు, ఎస్కే ఖాదర్ వల్లి, వల్లభనేని సత్యనారాయణ, పోతిరెడ్డి నాగరాజు, ముల్లంగి శ్రీనివాసరెడ్డి లతోపాటు నియోజకవర్గ, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంత బాబుపై టిడిపి నాయకుల ఫిర్యాదు



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 30:** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై చర్యలు తీసుకోవాలని మంగళవారం గంగవరం టిడిపి నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మొల్లేరు పిఎసిఎస్ అధ్యక్షుడు పాము అర్జున ఎంపీటీసీ తండా ఆదినారాయణ మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ టిడిపి నాయకులు తమన్న దొర, సత్యవేణి, కనిగిరి సుభాష్, రవి తదితరులు ఎస్సై వెంకటేష్ కు ఫిర్యాదు కాపీలను అందజేశారు.

## ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,30:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఎంపీడీవో సత్య హరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ఎంపీపీ చెలగల దొరబాబు, వైస్ ఎంపీ పీ కుంచె రాజా తదితరులు హాజరు కాగా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సమక్షంలో 2026 2027 బడ్జెట్ను అందరు ఆమోదంతో ప్రకటించారు. అలాగే అన్ని శాఖల అధికారుల ఒక్క పని తీరుపై ఎంపీపీ చలగల దొరబాబు సమక్షంలో అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ కుంచె రాజా మాట్లాడుతూ మహిళలకు హైవేపై ఉన్నప్పటికీ లోపల గ్రామాలకు బస్సు వచ్చే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తో పాటు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

## రమణ సేవాశ్రమంలో రమణ మహర్షి జయంతి వేడుకలు



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 30:**ప్రత్తిపాడు మండలం రాచపల్లి రమణ సేవాశ్రమంలో రమణ మహర్షి 146వ జయంతి వేడుకలు మంగళవారం స్వామి రామానంద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏలూరు జిల్లా ముండూరు గ్రామ అఖిలాంధ్ర సాధు పరిషత్ కార్యదర్శి కృష్ణ చరణానంద భారతీస్వామి, కొప్పవరం ప్రణవాశ్రమం సుమిత్రానంద సరస్వతి మాతాజీ, ఎరుకంపాలెం శ్రీ స్కంద దేశికాశ్రమము లక్ష్మణానంద స్వామి, వంగలపూడి గీతాశ్రమము విజ్ఞాన నందగిరి మాతాజీ, రాజమండ్రి చైల్డ్ వెల్ఫేర్ అధికారిణి బి పద్మావతి, గాజువాక అరుణాచల ధ్యానపీఠం ఉదయ స్వామి తదితరులు రమణతత్వం బాహ్య ప్రపంచపు ఆడంబరాలకు దూరంగా, నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. సకల జీవుల పట్ల అపారమైన ప్రేమను ప్రదర్శించిన ఆయన సందేశం సర్వకాలీనమని స్పష్టం చేశారు. ప్రజలంతా రమణ మహర్షి చూపిన సత్యం, శాంతి మార్గంలో పయనిస్తూ లోక కల్యాణానికి పాటుపడాలని వారు ఆకాంక్షించారు.

# కోనసీమ తిరుమలలో ఆధ్యాత్మిక మహోత్సవం

**ముక్కోటి ఏకాదశి వేడుకల్లో వాడపల్లి వెంకన్న తొలి హారతి ఉత్తర ద్వార దర్శనం చేసిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బండారు**



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 30:**ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని వైకుంఠ ద్వార దర్శన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుఝామున స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తొలి హారతులు నిర్వహించగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.వైకుంఠ ద్వార దర్శనం ద్వారా దర్శనం లభిస్తే మహాపుణ్యఫలం కలుగుతుందనే విశ్వాసంతో తెల్లవారుఝామున నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ విశేష పూజలు నిర్వహించి అనంతరం ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.తొలి దర్శన కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ కుమార్ మధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజులతో కలిసి సకుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.దర్శనానంతరం ఎంపీ గంటి హరీష్ కుమార్ మధుర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కోనసీమ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అలాగే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి వెంకన్న దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో శాంతి, భద్రత, సంక్షేమం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిసంక్షేమ పథాల్లో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు, మీడియా మిత్రులకు, అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు ముక్కోటి ఏకాదశి, ఆంగ్ల నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకల సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిత్రపటాలను ప్రజాప్రతినిధులు తిలకించారు. చక్కని ఏర్పాట్లు చేసిన ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ఆలయ యాజమాన్యాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, బండారు సచిన్, ఆలయ ధర్మకర్తలు, అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గీత దాటితే చర్యలు తప్పవు

* గండేపల్లి ఎస్సై శివనాగబాబు



**గండేపల్లి , పెన్ పవర్, గండేపల్లి, 30**

కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో గండేపల్లి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు.ఈ నెల 31వ తేదీ రాత్రి కొత్త ఏడాది వేడుకల సందర్భంగా మండలంలోని వేడుకల పేరుతో యువత రోడ్లపైకి వచ్చి కేక్స్ కట్ చేయడం, బాణసంచా కాల్చడం,గుంపులుగా చేరి హడావుడి చేయడం వంటివి,ముఖ్యంగా సైలెన్సర్ లేని బైక్ లను సీజ్ చేస్తామన్నారు.గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.స్నేహపూర్వక వాతావరణం లో న్యూ ఇయర్ వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని ఎస్సై శివ నాగబాబు అన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ విచక్షణ రహితంగా స్పీడ్ గా బైకులు,కార్లు ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దన్నారు.న్యూ ఇయర్ పార్టీ ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు అని ఆకాంక్షిస్తున్నామని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు

## ఇచ్చిన మాటప్రకారం పోలవరంజిల్లా చేశారు.

* టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బొర్రానరేష్ కుమార్,



**వి.ఆర్.పురంపెన్.పవర్.డిసెంబర్.30** బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపా లనఅందిస్తున్నది .కూటమి ప్రభుత్వం అని టీడీపీ మండల అధ్యక్షులు బొర్రానరేష్ కుమార్,అన్నారు.మాట ఇచ్చిన వెంటనే కార్యరూపం దాల్చే దృఢ సంకల్పం గల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన స్పష్టం చేశారు.రేఖపల్లి పర్యటన సందర్భం గా పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని యథాతథంగా అమలు చేసి చూపించడం ఆయన నాయకత్వానికి స్పష్టమైన నిదర్శనమని నరేష్ పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ,అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని నిర్ణయాలు తీసుకునే పాలన కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు.పోలవరం జిల్లా ఏర్పా టు కోసం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి చేసిన నిరంతర కృషి ప్రశంసనీయం,అనిర్వచనీయమని అన్నారు.పోలవరం జిల్లా ఏర్పాటు నిర్ణయం ఈ ప్రాంతానికి కొత్త దిశను చూపి,పరిపాలనా సౌలభ్యం,వేగవంతమైన అభివృద్ధి,ప్రజలకు మరింత చేరువైన పాలనకు బలమైన పునాదిని వేస్తుందని,బొర్రా నరేష్ కుమార్,కొనియాడారు.

# అనకాపల్లి జిల్లాలో నేరాలకు కళ్లెం




* 23 శాతం తగ్గిన మొత్తం నేరాలు
* సైబర్ నేరాలే ప్రధాన సవాల్

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 30 :** జిల్లా పోలీస్ శాఖ 2025 సంవత్సరానికి విడుదల చేసిన వార్షిక నేర నివేదిక జిల్లాలో శాంతిభద్రతల పరంగా గణనీయమైన మార్పును సూచిస్తోంది. మొత్తం నేరాలు 23 శాతం తగ్గడం జిల్లా పోలీస్ యంత్రాంగం తీసుకున్న వ్యూహాత్మక చర్యలకు నిదర్శనంగా నిలుస్తోంది. అయితే, అదే సమయంలో సైబర్ నేరాల పెరుగుదల కొత్త సవాలుగా మారినట్లు నివేదిక స్పష్టం చేస్తోంది.

తగ్గిన హింసాత్మక నేరాలు.. ప్రజా భద్రతకు ఊతం..

హత్యలు, ప్రాణహానికలిగించే దాడులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వంటి తీవ్రమైన నేరాల్లో భారీగా తగ్గుదల నమోదవడం ముఖ్యమైన పరిణామం. హత్య కేసులు 35 శాతం తగ్గడం, బాడిలీ ఆఫెన్సులు 29 శాతం తగ్గడం ద్వారా జిల్లాలో ప్రజలు మరింత సురక్షిత వాతావరణాన్ని అనుభవిస్తున్నారని చెప్పవచ్చు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 54 శాతం తగ్గడం సామాజిక సమతుల్యతకు అనుకూల సంకేతంగా భావించబడుతోంది.

మహిళలు, చిన్నారుల భద్రతలో పురోగతి..

మహిళలపై నేరాలు 25 శాతం తగ్గడం పోలీస్ శాఖ మహిళా భద్రతకు ఇచ్చిన ప్రాధాన్యతను సూచిస్తోంది. కిడ్నాప్ కేసులు, వరకట్న వేధింపుల తగ్గుదలతో పాటు, మిస్సింగ్ కేసుల్లో 81 శాతం మందిని సురక్షితంగా గుర్తించడం పోలీస్ విభాగం సమర్థతకు నిదర్శనం. అయితే, పోక్సో కేసుల్లో కేవలం స్వల్ప తగ్గుదల మాత్రమే నమోదవడం మరింత అప్రమత్తత అవసరాన్ని సూచిస్తోంది.

సైబర్ నేరాలు – పెరుగుతున్న ప్రమాదం..

మొత్తం నేరాలు తగ్గుతున్నప్పటికీ, సైబర్ నేరాలు 25 శాతం పెరగడం ఆందోళన కలిగించే అంశం. సోషల్ మీడియా వేధింపులు కూడా పెరుగుతున్నాయి. ఇది డిజిటల్ అవగాహన, సైబర్ భద్రతపై ప్రజలకు మరింత శిక్షణ అవసరమని తెలియజేస్తోంది.

సాంకేతికతతో వేగవంతమైన నేర ఛేదన..

సీసీటీవీ నెట్‌వర్క్ విస్తరణ, ఏఎఫ్ఐఎస్ వినియోగం, కాల్ డేటా విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులు నేరాల ఛేదనలో కీలక పాత్ర పోషించాయి. 450 సీసీటీవీ కెమెరాల విశ్లేషణతో హత్య కేసు ఛేదించడం, 24 గంటల్లో మరో హత్య కేసులో నిందితుడిని పట్టుకోవడం పోలీస్ శాఖ సామర్థ్యాన్ని చాటుతోంది.

మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు..

గంజాయి అక్రమ రవాణాపై తీసుకున్న కఠిన చర్యలతో ఎన్డిపిఎస్ కేసులు 21 శాతం తగ్గాయి. భారీగా మాదకద్రవ్యాలు, వాహనాలు స్వాధీనం చేసుకోవడం, పిట్ ఎన్డిపిఎస్ కేసులు నమోదు చేయడం ద్వారా మాఫియాపై గట్టి దెబ్బ పడినట్లు తెలుస్తోంది. ఆస్తుల ఫ్రీజింగ్ చర్యలు కూడా భవిష్యత్తులో నిరోధక ప్రభావం చూపే అవకాశముంది.

శిక్షలు 51 శాతం – న్యాయ వ్యవస్థలో ముందడుగు..

హత్య, గంజాయి, పోక్సో కేసుల్లో 51 శాతం కన్విక్షన్ రేటు సాధించడం జిల్లా పోలీస్ శాఖ దర్యాప్తు నాణ్యతను ప్రతిబింబిస్తోంది. మరణశిక్ష, జీవిత ఖైదు వంటి శిక్షలు పడటం నేరస్తుల్లో భయాన్ని పెంచే అంశంగా పరిగణించవచ్చు. మొత్తం మీద 2025 నేర నివేదిక అనకాపల్లి జిల్లాలో నేర నియంత్రణ దిశగా స్పష్టమైన పురోగతిని చూపిస్తోంది. హింసాత్మక నేరాలు, మహిళలపై నేరాలు తగ్గడం అభినందనీయం. అయితే, సైబర్ నేరాలు మరియు ఆస్తి సంబంధిత నేరాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రజల సహకారం, సాంకేతికత వినియోగం కొనసాగితే జిల్లాను మరింత సురక్షితంగా మార్చడం సాధ్యమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై అనకాపల్లి పోలీసుల కఠిన ఆంక్షలు

* నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
* జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 30 :** 2026 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, భద్రతతో నిర్వహించేందుకు అనకాపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. వేడుకల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యలనైనా సహించబోమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లావాసులందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూనే, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ముఖ్యంగా హోటళ్లు, రిసార్టులు, క్లబ్బులు మరియు బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వినోద కార్యక్రమాల్లో అశ్లీలత, నగ్న ప్రదర్శనలు లేదా సంస్కృతికి విరుద్ధమైన కార్యక్రమాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అన్ని కార్యక్రమాలు ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి ముగించాల్సిందేనని ఆదేశించారు.

పార్టీలు మరియు వేడుకల్లో డ్రగ్స్, నార్కోటిక్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయగా, నిర్వాహకులు లేదా పాల్గొనే వారు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధమని, ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

యువత బైక్ రేసింగ్‌లు, కారు రేసింగ్‌లు, అతివేగం మరియు అజాగ్రత్త డ్రైవింగ్‌కు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముండటంతో, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బృందాలను (స్పెషల్ టీమ్స్) ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై సున్నా సహన విధానం అమలు చేస్తామని హెచ్చరించారు.

అగ్ని ప్రమాదాల నివారణ దృష్ట్యా బాణసంచా కాల్చడంపై నిషేధం విధించారు. అలాగే డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగంపై పరిమితులు విధిస్తూ, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

ప్త పోలీసు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు లేదా గుంపులుగా ప్రదర్శనలు నిర్వహించకూడదని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు కీలక ప్రాంతాల్లో అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు.

## ముక్కోటి ఏకాదశి కి వెంకన్న దేవాలయాలకు పోటెత్తిన భక్తులు



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 30:**ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు పాణింగపల్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి వారికి చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక పూజల్లో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయాల్లో తెల్లవారుజామున ఉత్తర ద్వార భక్తులకు ప్రవేశం కల్పించారు. పుల్లేటికుర్రు వెంకటేశ్వర స్వామి ఆలయం. వ్యాఘేశ్వరం, ఇరుసుమండ, నందంపూడి, తొండవరం వాకలగరువు, చిరతపూడి: ఇసుకపూడి, కె.పెదపూడి. గంగలకుర్రు, గంగలకుర్రు “అగ్రహారం, ముక్కామల, మొసలపల్లి, పసుపల్లి, కముజువారి లంక, మాచవరం గ్రామాల్లో ఉన్న ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఎస్టియు డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ



**ఆలమూరు, పెన్ పవర్,డిసెంబర్ 30;** మండల కేంద్రమైన ఆలమూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎస్టియు ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం 2026 డైరీ, క్యాలెండరును మండల విద్యాశాఖాధికారి బి అప్పాజీ మంగళవారం ఆవిష్కరించారు. డైరీ, క్యాలెండరు ఉపాధ్యాయులకు ఉపయోగపడే సమాచారంతో ఆకర్షణీయంగా ఉందని తెలిపారు.ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తున్న ఎస్టియు మండల శాఖని ఆయన అభినందించారు.అలాగే త్వరలో మండలంలోని ఉపాధ్యాయులకు అవసరమగు సియల్ దరఖాస్తు పుస్తకాలను వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ సలాది నాగేశ్వరరావు ఆర్థిక సౌజన్యంతో పంపిణీ చేయడం జరుగుతుందని మండల శాఖ అధ్యక్షులు సలాది శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసా నాగ వీర దుర్గాప్రసాద్,విద్యా భవన్ కన్వీనర్ కెఎస్ఎన్ మూర్తి,మహిళా కార్యదర్శి టి.బాల ఉమామహేశ్వరి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భజన సంఘ గురువులకు సన్మానాలు



**గండేపల్లి, పెన్ సూపర్, గండేపల్లి ,30:**మండలంలో మల్లేపల్లి గ్రామం నీలకుండీలు తోట రామాలయం ఆవరణలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భజన సంఘ గురువులు వలబశెట్టి బుజ్జి తెలగరెడ్డి శ్రీనివాసులను మంగళవారం గండేపల్లి ఎస్సై శివ నాగబాబు,ఎంపీడీవో హరికృష్ణ సత్య రెడ్డి,ఏ..ఓ.కె చంద్రరావు చేతుల మీదగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ..గత 21 సంవత్సరాలుగా రామాలయం వద్ద కార్తీక మాసం నెల రోజులు నగర సంకీర్తనలు చేయడంతో పాటు ఎంతోమందికి భజన కీర్తనలు నేర్పించారని వారి భక్తి గుర్తిగా ఈ చిరు సత్కారం చేస్తున్నట్లు వారు తెలిపారు.గండేపల్లి ఎస్సై మాట్లాడుతూ.. దేవుడు సన్నిధిలో భజన కార్యక్రమాలు చేయడంతో పాటు పలువురికి భజన ఎలా చేయాలో నేర్పించడం మంచి కార్యక్రమం అని నేర్చుకున్న భజన భక్తులు మరింత మందిని ప్రోత్సహించి దేవుడు కార్యక్రమంలో పాలుపంచుకునేలా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటేశులు తెలగ రెడ్డి భద్ర రావు గ్రామ పెద్దలు వాళ్ళబశెట్టి వెంకటరమణ తెలగ రెడ్డి భాస్కరరావు వలబశెట్టి వీరభద్రం ఇంటి సత్యనారాయణ వి శ్రీను తదితరులు పాల్గొన్నారు.